
# యథార్థం

రచన: శ్రీ అడపా రామకృష్ణశ్రీ



పెను చీకటాయే లోకం చెలరేగే నాలో శోకం......అంటూ ఆ మధ్య రేడియోలో అకస్మాత్తుగా వినవచ్చింది గద్గదమైన స్వరంతో!

మమతలు పెంచుకొని, అనురాగా లనుభవించి ప్రేమామృతంలో పరవశిస్తున్న రోజుల్లో ఆ యిద్దరి గాఢ ప్రేమికుల మధ్య వియోగం ఏర్పడినప్పుడు ఆశలు చంపుకొని విరక్తిగా శోకించినప్పుడు లేచే హృదయ విదారకమైన కర్కసపు వినాదం. ఆ గానం.

లోకం పెను చీకటవుతుందా? అంటే.

---

అతులితమైన ఆనందానురాగాలతో, అలౌకికమైన ప్రేమానురాగాలలో వారి మనసులు తేలిపోయాయి.

ఈ సమస్త ప్రపంచాన్నీ తృణీకరించిన వారికి ఆ నిస్తబ్ధ గంభీర వాతావరణంలో వారి గుండెలు మ్రోగిన చప్పుడు మినహా వారికింకేమీ అంతుపట్ట లేదు.

అలా తన్మయావస్థలో ఎంతసేపున్నారో వారికే తెలీదు.

'అప్రయత్నంగా తలెత్తి చూసిన రాధ—అప్రతిభురాలే అయింది!

ఎదురుగా కన్నీరు కారుస్తూ...నిస్సహాయురాలై వాత్సల్యం కురిపిస్తున్న వ్యక్తి—వారి తల్లి ఆనందమయి!!

(పూజ్యులైన మాతృదేవి పాదపద్మాలకు అంకితం)

అసంభవ మనుకోవచ్చు, కాని కాళరాత్రి కటిక చీకటిలో మాత్రం ప్రేమికుల మధ్య సంభవమే!

లోతైన బావియందు చీకటిగా నున్నంత వరకు ప్రపంచమంతా చీకటిమయమేనని ఓ మూగజీవి తలపోస్తుందట.

ప్రేమికుల ప్రేమ ఫలించకపోతే లోకం గ్రుడ్డి వానిక్రింద జమకడ్తారు.

గుడ్డివాడికి లోకమంతా అంధకార బంధురమే మరి.

అరుణుని కిరణాలు కరువైతే మాత్రం లోకమంతా పెను చీకటౌతుంది.

సాగరం సందడి చేస్తూ ఉగ్రరూపం దాలుస్తుంది. వాయువు సుడిగాలిగా మారుతుంది. పంచభూతాలు ఒక్కసారిగా విజృంభిస్తాయి.

ప్రకృతి భీభత్సమైపోతుంది.

అలాంటి అల్లకల్లోలంలో యే జీవికైనా ప్రశాంతత లభిస్తుందా?

ప్చ! లభ్యమవదు!

అంటే ప్రేమికులమధ్య చెలరేగే చైతన్యం వలన మహో గంభీరమైన ఈ స్రవంతిలో


*Our SERVICE to the NATION*

*Thro' Agriculturists & Industrialists'*

INSIST ON

GEECO MOTORS

TRADE MARK



# GEECO MOTORS


are renowned for:—

GUARANTEE
ECONOMY
EFFICIENCY
CONSTRUCTION & OUTPUT

3 Phase Electric Motors upto 25 H. P. in 1,440. 960 and 2,880 H. P.
Fractional H. P. Motors up to 2 H. P. in 1,440 R. P. M.

## CENTRIFUGAL PUMPS

Double Pulley pumps upto 6"
Direct coupled pumps upto 6"
Domestic Pumps —all Stage upto 1½"




Also manufacturing single arm & Double arm split pulleys for industrial uses

— AGENTS WANTED IN UNREPRESENTED AREAS —

*Manufacturers* :

## GENERAL ENGINEERING COMPANY

Patel Road, (Phone: 3611), COIMBATORE-9.)
Branch: 316, Thambu Chetty Street, Madras-1.
(Approved by Madras, Kerala and Andhra Pradesh Governments)

యిలాంటి వికృతపు భయానాదములు కానవస్తుంటాలు.

లోకం పెను చీకటవనక్కర్లేదు. ఒక్క నగరం అంధకార మవుతే చాలును.

మనిషికి మనిషికి దోపిడి జరుగుతుంది. హంతకులు విజృంభిస్తారు. ప్రమాదభరితమైన సంఘటనలలో ఆశాజీవుల ఆర్తనాదాలు విన్పిస్తాయి. నగరమంతా కారు చీకటిలో కరిగిపోతుంది.

కళ్ళుండి కూడ నిశీదిలో నిర్భయంగా చూడలేని చవటల మవుతాము.

అంధునితో అంధకారంలో ఆడుకుంటున్నట్లుంటుంది.

ఒక్క నగరమే చీకటిలో చిందరవందరైపోతే, లోకమే పెనుచీకటికి లోనైతే మరి వేరే విశదీకరించనక్కర్లేదు.

ప్రేమికుల హృదయాలు ఎడబాటు పొందినప్పుడు, ఆ వియోగాన్ని భరించలేనప్పుడు తమసిలో తపించిపోతారు.

జీవితం విరక్తితో విసిగిపోతుంది. శోకం చెక్కిళ్ళపై చెలరేగుతుంది. హృదయాలు ఉప్పెనలా పొంగిపోతాయి. మనోబాధతో యిరువురు కలవరిస్తారు.

ధనము హరించిపోతుందేమోనని ధన ప్రియుడు నిద్రపోవక భయంతో నున్నట్లు ప్రియేసీ ప్రియులు రేయల్లా జాగరణ చేస్తారు.

కరీఘపోయిన పేదవాడి ఆర్తనాదంలా శోకిస్తూ బాధను వ్యక్తం చేయలేక విలపిస్తారు.

తిండిలేక అలమటించే అంధుని బాధ అక్రోశిస్తున్నట్లుగా విరక్తి చెందుతారు.

సవతితల్లి పెట్టిన కష్టాలకు తట్టుకో-లేక శోకాగ్నిలో తిరిగిన వాడిలా కుటుంబంలో విభేదాలను పెంపొందించుకొని, అనుమానాలను అవకాశంగా తీసుకొని అపార్థాలతో ఆత్మ విశ్వాశాన్ని కోల్పోయి అనర్థాన్ని సూచించు కుంటారు.

యిలాంటి పరిణామాలకు లోనైన ప్రేమ వ్యక్తుల పరిస్థితి శోక సుడిగుండంలో స్థంబించిపోయినట్లుంటుంది.

ప్రేమించిన వ్యక్తులు దూరమైనప్పుడు, పెద్దలు దానికి అడ్డుచెప్పి నిరసన దెల్పి నిషేధించిన నాడు, నలుగురిచే నిందలు మోపబడిన నాడు; అంకురించిన ప్రేమ విషమయంగా మారిపోయిననాడు, విధి మనస్సును విసిగించిన నాడు, శోకంఉగ్ర రూపం దాల్చుతుంది. ఆ మనోబాధతో కంటికీ మింటికీ ఏకమైనట్లు భయ శోకవ్యాకుల చిత్రమై హృదయం కాఠిన్యానికి లోనై కర్కసంగా మారిపోతుంది. అప్పుడు దావాగ్ని జ్వాల హృదయాలలో నిండిన అనురాగాన్ని అంతరింప జేస్తుంది.

చనిపోవటానికి విశ్వ ప్రయత్నాలు చేస్తారు. విధి చావనున్న వారిని చంపక మహా వైభవంతో వెలుగొందుచున్న జీవుల్ని చూచి ఓర్వ లేక వక్రిస్తూ అంత మొందిస్తుంది.

మరి జీవితం ఊయల లాంటిది. ఒక్కొక్కప్పుడు అడుగడుగున విజయగంట మారు మ్రోగుతుంది. లేకపోతే అపజయాలు సంభవిస్తుంటాయి. అలాంటి క్లిష్ట వైపరీత్యం వలన ఒడుదుడుకులు సంభవిస్తాయి. అలలలాంటి ఆనందం యెంతో కాలమాగదు. కాల దేవత అజ్ఞాత హస్తాలతో మానవుని యెంతో విచిత్రంగా నడిపిస్తుంది.

జీవితాత్మలు చక్కెర పొంగలని మోసపోయి ఆరగిస్తే విషమయంగా మారిపోతుంది.

తనువంతా కషాయంతో విషపూరిత మౌతుంది, మరి ఏ అతీత శక్తి ఈ సాహస కృత్యం చేస్తుందో ఏమో!

అంతటి అసక్తి దాయకంగాను అద్భుతంగాను మనల్ని మార్చివేస్తుంది.

యిలాంటి తీవ్ర సంఘర్షణ చిత్రీకరింపబడిన నాడే ప్రేమ పెనుచీకటౌతుంది, శోకం చెలరేగుతులది.